# 4 మూడంకెల సంఖ్యలను పోల్చడం



**1. కింది నోట్లు, నాణాలు చూడండి. ఏవి ఎక్కువో? ఏవి తక్కువో చెప్పండి?**

రంగమ్మ , సీతమ్మ సంతలో కూరగాయలు అమ్మారు. వారికి కింది విధంగా నోట్లు, నాణాలు వచ్చాయి. ఎవరు ఎక్కువ సంపాదించారు?



రంగమ్మ




సీతమ్మ





రంగమ్మ సంపాదించినది : ☐

సీతమ్మ సంపాదించినది : ☐



**పై విధంగా నోట్లు, నాణాలు ద్వారా మూడంకెల సంఖ్యలను పోల్చడంలో అవగాహన కల్పించండి.**

© SCERT not to be republished

452 లో వందలు 4 ఉన్నాయి.    381 లో వందలు 3 ఉన్నాయి.

రూ.400 కన్నా, రూ.300 తక్కువ. అంటే రంగమ్మ ఎక్కువ సంపాదించింది.

రూ.452 కంటే రూ.381 చిన్నది. అనగా $381 < 452$ లేదా

రూ.381 కంటే రూ.452 పెద్దది. అనగా $452 > 381$

మరొకరోజు రంగమ్మ, సీతమ్మ కూరగాయలు అమ్మగా కింది విధంగా నోట్లు, నాణాలు వచ్చాయి. ఎవరు ఎన్ని సంపాదించినట్లు?



© SCERT not to be republished

రంగమ్మ సంపాదించినది : ☐    సీతమ్మ సంపాదించినది : ☐

అనగా ఇద్దరు సమానంగా సంపాదించారు. $216 = 216$

**పై విధంగా నోట్లు, నాణాలు ద్వారా మూడంకెల సంఖ్యలను పోల్చడంలో అవగాహన కల్పించండి.**

**2. కింది నోట్లు, నాణాలు చూడండి. ఏవి ఎక్కువో, ఏవి తక్కువో చెప్పండి.**

| | |
|---|---|
| 354 |  |
| 321 |  |

© SCERT not to be republished

354, 321 లో వందలు సమానంగా ఉన్నాయి.

ఇపుడు పదులను పరిశీలించండి.

354 లో 5 పదులున్నాయి. 321 లో 2 పదులున్నాయి.

354 లో, 321 లో కంటే పదులు ఎక్కువగా ఉన్నాయి.

కావున 354 పెద్ద సంఖ్య.


దీనిని 321 కన్నా 354 పెద్దది అని చదువుతాం.

$354 > 321$

అలాగే 354 కన్నా 321 చిన్నది అని చదువుతాం.

$321 < 354$

మూడంకెల సంఖ్యలలో వందలు సమానంగా ఉన్నప్పుడు పదులు ఎక్కువగా ఉన్న సంఖ్యయే పెద్ద సంఖ్య.



**పై విధంగా నోట్లు, నాణాలు ద్వారా మూడంకెల సంఖ్యలను పోల్చడంలో అవగాహన కల్పించండి.**

**3. కింది నోట్లు, నాణాలు చూడండి. ఏవి ఎక్కువో, ఏవి తక్కువో చెప్పండి.**

| | | | |
|---|---|---|---|
| **231** |  |  |  |
| **235** |  |  |  |

© SCERT not to be republished

231, 235 లో వందలు, పదులు సమానంగా ఉన్నాయి.

ఇపుడు ఒకట్లను పరిశీలించండి. 231 లో 1 ఒకట్లున్నాయి.

235 లో 5 ఒకట్లున్నాయి.


231 లో కంటే 235 లో ఒకట్లు ఎక్కువగా ఉన్నాయి.

కావున 235 పెద్ద సంఖ్య.

అనగా 231 కన్నా 235 పెద్దది. **$235 > 231$**

లేదా 235 కంటే 231 చిన్నది. **$231 < 235$**

మూడంకెల సంఖ్యలలో వందలు, పదులు సమానంగా ఉన్నప్పుడు ఒకట్లు ఎక్కువగా ఉన్న సంఖ్యయే పెద్ద సంఖ్య.



**పై విధంగా నోట్లు, నాణాలు ద్వారా మూడంకెల సంఖ్యలను పోల్చడంలో అవగాహన కల్పించండి.**

## అభ్యాస కృత్యాలు

**1. పెద్ద సంఖ్యను గుర్తించి '✓' పెట్టండి.**

ఉదా: 294, 319 ✓

(అ) 756, 432

(ఆ) 670, 679

(ఇ) 550, 543

(ఈ) 856, 851

**2. చిన్న సంఖ్యను గుర్తించి '◯' చుట్టండి.**

ఉదా: (738), 769

(అ) 463, 154

(ఆ) 537, 645

(ఇ) 248, 264

(ఈ) 707, 705

**3. ఖాళీ ☐ లలో సరైన >, < , = గుర్తులను రాయండి.**

ఉదా:- 304 [>] 201; 475 [<] 616; 254 [=] 254

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| (అ) | 620 | ☐ | 580 | (ఉ) | 620 | ☐ | 580 |
| (ఆ) | 937 | ☐ | 975 | (ఊ) | 937 | ☐ | 975 |
| (ఇ) | 763 | ☐ | 746 | (ఎ) | 763 | ☐ | 746 |
| (ఈ) | 864 | ☐ | 953 | (ఏ) | 864 | ☐ | 953 |

**4. కింది సంఖ్యలను ఆరోహణ, అవరోహణ క్రమంలో రాయండి.**

| | సంఖ్యలు | ఆరోహణక్రమం | అవరోహణక్రమం |
|---|---|---|---|
| ఉదా:- | 367, 212, 684, 801 | 212, 367, 684, 801 | 801, 684, 367, 212 |
| (అ) | 405, 408, 500, 306 | | |
| (ఆ) | 684, 648, 635, 653 | | |
| (ఇ) | 339, 333, 337, 335 | | |
| (ఈ) | 569, 575, 557, 596 | | |

**1 నుండి 7 వరకుగల అభ్యాసాలు పిల్లలు సొంతంగా చేయడానికి సూచనలను అవగాహనపరచండి.**

© SCERT not to be republished

**5. 7, 8, 9 లతో ఏర్పడే మూడంకెల సంఖ్యలు రాయండి.**

789

వీటిలో చిన్న సంఖ్య ______ పెద్ద సంఖ్య ______

పై సంఖ్యల ఆరోహణ క్రమం : ______ ______ ______ ______ ______ ______

అవరోహణ క్రమం : ______ ______ ______ ______ ______ ______

**6. పదుల స్థానంలో 9 ఉండేలా మూడంకెల సంఖ్యలు పది రాయండి.**

వీటిలో చిన్న సంఖ్య ______ పెద్ద సంఖ్య ______


**7. 7, 4, 6 లతో ఏర్పడే రెండంకెల సంఖ్యలు, మూడంకెల సంఖ్యలు రాయండి. వాటిని గుర్తులు సరిపోయే విధంగా కింది గళ్లలో నింపండి.**

ఉదా: రెండంకెల సంఖ్యలు : 74, 67, 46, .......................

మూడంకెల సంఖ్యలు : 476, 467, 674, .......................

| | | | |
|---|---|---|---|
| ఉదా: | 74 | > | 46 |
| (అ) | | < | |
| (ఆ) | | > | |

| | | | |
|---|---|---|---|
| ఉదా: | 467 | < | 674 |
| (ఇ) | | < | |
| (ఈ) | | > | |



సూచనలకు అనుగుణంగా పై అభ్యాసాలను పిల్లలు సొంతంగా చేసేలా అవగాహన కల్పించండి.

© SCERT not to be republished